అరకు, దుంబ్రిగూడల్లో భారీ వర్షం

మండుతున్న ఎండలకు ఉపశమనం, చల్లటి వాతావరణం

విశాలాంధ్ర అరకులోయ రూరల్/దుంబ్రిగూడ : అరకులోయ నియోజకవర్గం ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం సమయంలో సుమారు గంట సేపు వడగాలు భారీ వర్షం కురిసింది, సుమారు గంట పాటు కురిసిన వర్షానికి మండల కేంద్రం ప్రధాన రహదారిలో జనజీవనం స్తంభించింది, ప్రధాన రహదారిలో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచి పోయింది, రోడ్లపై నిలిచిన వాహనాలు, గాలి వానతో కూడిన భారీ వర్షానికి తోడు వడగలుపులు కురుస్తూ సుమారు గంటన్నరసేపు వరకు విద్యుత్ సౌకర్యం అంతరాయం ఏర్పడింది, కొద్దిసేపు వరకు జనజీవనం స్తంభించి పోయాయి, అయితే ఈ వారంలో అప్పుడప్పుడు కురుస్తున్న భారీ వర్షాలకు గురువారం అరకులోయ ప్రాంతం పూర్తిగా చల్లబడింది, తీవ్ర ఎండవేడికి అరకులోయ ప్రజలకు భారీ వర్షం చల్లటి కబురు అందించింది,ఉష్ణోగ్రత ప్రాంతాన్ని చల్లార్చి ప్రజలకు కొంత వాతావరణ ఉపశమనం కలిగిందని చెప్పవచ్చు, మండుతున్న ఎండలో ప్రజలకు చల్లటి వాతావరణ కబురు చెప్పిన వడగాలు వర్షం, గిరిజనుల సాంప్రదాయ పోడు వ్యవసాయానికి చల్లని కబురుగా రంజాన్ మాసంలో అప్పుడప్పుడు వర్షం గిరిజన రైతులకు సంతోషాన్నిస్తుందని చెప్పక తప్పదు, ఇదే వాతావరణం కొనసాగి సంపూర్ణ వర్ష పాతం కలిగినట్లయితే, గిరిజన రైతుల వ్యవసాయ పంట పొలాలకు, పోడు వ్యవసాయానికి మేలు జరిగే అవకాశం ఉందని పలువురు అంచనా వేస్తున్నారు.

దుంబ్రిగూడ : మండలంలోని గురువారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఇటీవల కాలం నుండి భానుడితాపంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న మండల గిరిజన ప్రజలు కురిసిన భారీ వర్షంతో సేద తీరారు. మధ్యాహ్నం మూడున్నర గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు ఎటువంటి ఎడతెరపి లేని వర్షం కురిసింది. భానుడి భగభగతో విలవిలలాడిన మండల ప్రజలు ఈ భారీ వర్షంతో మండల వాసులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

ఉపాధి పనుల సద్వినియోగంతో ఆర్థిక పురోగతి : ఏపీఓ దొరబాబు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వలస నివారణలో భాగంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామీణ ఉపాధి హామీ పనులను ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక పురోగతి సాధించాలని, మండల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో దొరబాబు తెలిపారు. మండలంలోని అ రమ పంచాయతీలోని తుంర్రం గుడ, ఉసిరి గూడ గ్రామాల్లో ఉపాధి కూలీలు చేపడుతున్న రాతికట్లు, టెర్రేసింగ్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ సిబ్బంది అయినా క్షేత్రస్థాయి విఆర్పిలు ఇచ్చిన కొలతలను క్రమం తప్పకుండా పనిచేయాలన్నారు. ఉపాధిహామీ పథకం నియమ నిబంధనల ప్రకారం ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు ఉపాధి పనులు చేయాల్సి ఉంటుందని ఆయన సూచించారు. ఎండల తీవ్రత కారణంగా రోజువారి పని ప్రకారం పని చేస్తే పనికి తగ్గ వేతనం ఉపాధి కూలికి వర్తిస్తుందని ఆయన సూచించారు. తద్వారా ప్రతి ఒక ఉపాధి కూలీలు ఆర్థికంగా పురోగతి సాధించగలరని ఆయన ఆకాంక్షించారు. తన వెంట ఆ పంచాయతీ టెక్నికల్ అసిస్టెంట్లు సతీష్ వీఆర్పీలు బలరాం తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే మోడీని ఓడించాలి : సీతారాం ఏచూరి

విశాలాంధ్ర-కూనవరం : దేశంలో ఇప్పుడు జరగబోతున్న ఎన్నికలు దేశ భవిష్యత్తుకి అత్యంత కీలకమైనవని, రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు ప్రజాస్వామ్యం లౌకిక సమైక్యతలను కాపాడుకోవాలంటే వాటి విధ్వంసానికి పూనుకున్న నరేంద్ర మోడీని ఓడించడం ఒక్కటే మార్గమని సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. రంపచోడవరం అసెంబ్లీ అరకు పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తున్న సిపిఐ కాంగ్రెస్ బలపరుస్తున్న సిపిఎం అభ్యర్థులు లోతరామరావు అప్పలనర్సు ల విజయాన్ని కాంక్షిస్తూ కూనవరంలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. మోడీ ఆర్థిక మతతత్వ విధానాలను ప్రశ్నించే ఎంతోమంది ప్రతిపక్ష కార్యకర్తలను, జర్నలిస్టులను ఛార్జ్ షీట్ కూడా వేయకుండా ఐదు నుంచి ఆరు సంవత్సరాల పాటు జైలులో ఉంచారని, వారు ఏం నేరం చేశారో కూడా ఇప్పటివరకు సమాజానికి తెలియదని ఇంతటి నిరంకుశ పరిపాలన దేశంలో ఎన్నడు చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారి మోడీ గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని ప్రాథమిక హక్కులు ప్రజాస్వామ్యం లౌకికవాదం హరించి వేస్తారని మతతత్వ ధోరణితో హింస పెరిగిపోతుందని జోష్యం చెప్పారు. దేశంలో 70 శాతం మంది ప్రజల వద్ద అంటే సుమారు 100 కోట్ల మంది ప్రజల వద్ద ఉన్న సంపద ఎంతో కేవలం 22 మంది వ్యక్తుల వద్ద ఉన్న సంపద కు సమానమని అన్నారు. 16 లక్షల కోట్ల రూపాయల కార్పొరేట్ కంపెనీల మోడీ మిత్రుల బ్యాంకు రుణాలను మాఫీ చేయడం వలన ఇది జరిగిందని ఆరోపించారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తే తప్ప రిజర్వేషన్ల రద్దు కుదరదని రాజ్యాంగం రద్దు చేయడానికి పెద్ద కుట్ర జరుగుతుందని అన్నారు. అనంతరం సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తనకు అధికారం ఇస్తే ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తుని మార్చేస్తానని గంభీరమైన హామీలు గుప్పించి తీరా అధికారం చేపట్టాక లక్షల ఎకరాల గిరిజనుల భూములను ముంపుకు గురి చేసి గిరిజనులకు తీరని అన్యాయం చేశారనివిమర్శించారు. పోలవరం నిర్వాసితులకు ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడ నెరవేర్చకుండా మళ్లీ ఏ మొఖం పెట్టుకొని ఎన్నికలకు సిద్ధమయ్యావు జగన్ అని ప్రశ్నించారు కుటుంబాన్ని రోడ్డుపాలు చేసి ఐదేళ్లపాటు ప్రజలను గాలికి వదిలేసి ఇప్పుడు రోడ్డెక్కి మరోసారి మోసం చేయడానికి సిద్ధమయ్యావని ప్రజలు తెలుసుకున్నారని ఎద్దేవా చేశారు తనది కడప పౌరుషమని ప్రగల్భాలు పలికే నువ్వు ఢిల్లీ పోయి మోడీ కాళ్లు ఒత్తడానికి వంగి వంగి నమస్కారాలు పెట్టడానికి సిగ్గు లేదా అన్నారు చంద్రబాబు పవన్ కళ్యాణ్ జగన్మోహన్ రెడ్డి ఈ ముగ్గురిలో ఎవరికి ఓటేసిన నరేంద్ర మోడీ జేబులోకే పోతాయని అతనే ప్రధానమంత్రి అవ్వడానికి ముగ్గురు విడివిడిగా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ దళితులను దారుణంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసే వైసిపి గుండాలకు ఓట్లు వేస్తే మన బిడ్డల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుందని అన్నారు. ఈ బహిరంగ సభలో వై వి రావు కుంట కాంగ్రెస్ ఎమ్మెల్యే కొవ్వాసి లక్మా, బండారు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు లేకున్నా... మేము సైతం

విశాలాంధ్ర-చింతపల్లి : మాకు ఓటు హక్కు లేకున్నా మా కుటుంబాలలో పార్టీలపై ఉన్న అభిమానంతో మేము సైతం పార్టీల జెండాలు చేత చేతబూని అభిమానం చాటుకుంటున్నా మని మన్య ప్రాంతానికి చెందిన గిరిజన బిడ్డలు అంటున్నారు. అటు తెదేపా, ఇటు వైకాపా, మరోపక్క జనసేన జెండాలను ధరించి ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

గుంతల మయంగా ప్రధాన రహదారులు

విశాలాంధ్ర-ముంచింగిపుట్ : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం కుత వేటు దూరంలో గల చోటా ముక్కిపుట్టు బ్రిడ్జి సమీపంలోగల రహదారి పాడేరు నుండి జోలపుట్టు వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి ముంచింగిపుట్ మండలం ఏనుగురాయి పంచాయతీ చోటముక్కి ఫుట్ ప్రధాన రహదారి కల్వర్టు వద్ద గుంతలు ఏర్పడి అస్తవ్యస్తంగా ఉండటంతో పలుమార్లు ఏక్సిడెంట్లు జరిగి పలువురు తీవ్ర గాయాలయిన సంఘటనలు ఉన్నప్పటికీ రోడ్లు భవనాల శాఖ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని పలువురు వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ గుంతలు ఏర్పడి ఉండడంతో వర్షాలు కురుస్తున్నముతో వరద నీరు చేరి ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక ద్విచక్ర వాహన చోదకులు వాహనాలుఅదుపు తప్పి వాహనాలు బోల్తా కొట్టితీవ్ర గాయాలు అయిఆసుపత్రులు పాలైన సంఘటనలు ఉన్నప్పటికీ ఆర్అండ్ బి శాఖ అధికారులుచూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని పాడేరు జోలపుట్టు రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనదారులు ఆటోలు ప్రయాణికులు తీవ్రవిచారణ తెలుపు చున్నారు.ఇప్పటికైనా ఆర్అండ్ బి శాఖ అధికారులు స్పందించి చోటాముక్కి ఫుట్ కల్వర్టు లోగుంతలు పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు వాహన చోదకులు కోరుతున్నారు.

పోలింగ్ సిబ్బంది తరలింపునకు పటిష్ట చర్యలు

రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

విశాలాంధ్ర-అరకులోయ రూరల్ : పోలింగ్ సిబ్బందిని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి పటిష్టమైన చర్యలు చేపట్టాలని అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పిఓ వి. అభిషేక్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. ప్రిసెండింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది సకాలంలో సంబందిత పోలింగ్ కేంద్రాలకు చేర్చాలని సెక్టార్ అధికారులకు దిశా నిర్దేశం చేసారు. గురువారం అరకు వ్యాలీ తాహశీల్దార్ కార్యాలయంలో సెక్టార్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజ వర్గంలో ఆరు మండలాలను 54 సెక్టార్లుగా విభజించడం జరిగిందన్నారు. రెండు మండలాలకు ఒక ప్రతేకమైన షామియానాలను ఏర్పాటు చేసి ఇవి ఎం యంత్ర పరికరాలను పంపిణీ చేస్తామన్నారు. ప్రిసైడింగ్ అధికారులు తమ సహచర పోలింగ్ సిబ్బందితో సకాలంలో రిసెప్షన్ కేంద్రానికి చేరుకుని ఇ వి ఎం లు, ఇతర ఎన్నికల సామగ్రి తీసుకుని, వాటిని పూర్తిగా పరిశీలించి నిర్దేశించిన వాహనంలో బయలు దేరి పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని చెప్పారు. పోలింగ్ సిబ్బందిని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేర్చవలని బాధ్యత సెక్టార్ అధికారులపైనే ఉందన్నారు. ఏజెన్సీలో విభిన్న వాతావరణ పరిస్థితులు ఉంటాయని మధ్యాహ్నం రెండు గంటలలోపు బయలుదేరి వెళ్లాలన్నారు. అనంతగిరి, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలకు చెందిన ఎన్నికల అధికారులు, సబ్బంది ముందుగానే బయలు దేరి వెళ్లాలని చెప్పారు. పోల్ డే మేనేజిమెంట్ యాప్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సబ్బంది, సెక్టార్ అధికారులు సమన్వయంతో పనిచేసి సార్వత్రిక ఎన్నికలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే తగిన మూల్యం చెల్లించ వలసి ఉంటుందన్నారు. రిసెప్షన్ సెంటర్ వద్ద అరుకు వ్యాలీ, అనంతగిరి మండలాలకు ఒక పగోడా, దుంబ్రిగుడ, హుకుంపేట మండలాలకు ఒక పగోడా, ఆదేవిధంగా పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలకు ఒక పగోడా ఏర్పాటు చేసామని చెప్పారు. పోలింగ్ కేంద్రం పరిదిలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ముందుగానే కంపార్టుమెంటులు సిద్ధం చేసుకుని పోలింగ్ రోజు ఐదు గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించి ఏడుగంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. ప్రతీ రెండు గంటలకు పోల్ పర్సంటేజ్ సమాచారం జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం అందించాలని చెప్పారు. నెట్ సదుపాయం అందుబాటులో ఉన్న ప్రాంతంలో రన్నర్‌లను ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్‌డిసి వి.వి.ఎస్.శర్మ, తహశీల్దారులు సోమేశ్వరరావు, సుధాకర్, సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ అధికారంలోకి వస్తేనే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి

పాడేరు ఎన్డీఏ అభ్యర్థి గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర-సీలేరు... ఎన్డీఏ అధికారంలోకి వస్తేనే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని పాడేరు నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి గిడ్డి ఈశ్వరి కోరారు. గురువారం జీకేవీధి మండలం దారకొండలో ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత టీడీపీ హయంలో నిర్మించిన రోడ్లే ఇప్పుడు దర్శనమిస్తున్నాయన్నారు. వైసీపీ హయాంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. చంద్రబాబు మళ్లీ సీఎం అయితే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి జరుగుతాయన్నారు. కావున ఈ ఎన్నికల్లో ఎంపీగా కొత్తపల్లి గీతను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

స్థాపితం : 1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
విశాలాంధ్ర దినపత్రికకు
అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ కింది తెలపబడిన
మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో
జర్నలిస్టుగా పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.
కావాల్సిన ప్రాంతం : కొయ్యూరు
సంప్రదించవలసిన నెం : యర్రయ్యరెడ్డి
7989138129,7386603589

గర్భిణీల ఆరోగ్యాన్ని పర్యవేక్షణ చేయాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయపార్వతి

విశాలాంధ్ర-బెలగాం : గర్భిణీల ఆరోగ్యాన్ని పర్యవేక్షణ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. విజయపార్వతి అన్నారు. వీరఘట్టం పిహెచ్సి గురువారం ఆమె సందర్శించి అక్కడ నిర్వహించిన పిఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. గర్భిణీలకు నిర్వహిస్తున్న ఆరోగ్య తనిఖీలు, పరీక్షలు పరిశీలించారు. వివరాలు, నివేదికలు ఎంసిపి కార్డులో స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. సకాలంలో అల్ట్రా, టిఫా స్కానింగ్స్ జరిగేలా దృష్టి సారించాలన్నారు. ప్రసవానికి నెల ముందుగానే బర్త్ ప్లానింగ్ చేయాలన్నారు. వేసవి రీత్యా జాగ్రతలను పాటించాలని అందుబాటులో ఓఆర్ఎస్ ఉంచాలన్నారు. ఆరోగ్య సలహాలు తెలియజేసే కిల్కారీ సందేశాన్ని ప్రతీ గర్భిణీ వినాలన్నారు. హైరిస్క్ గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ తప్పనిసరి అన్నారు. పిహెచ్సిలో సాధారణ ప్రసవాలు జరగాలన్నారు. గర్భిణీ నమోదు చేసినప్పటి నుండి ప్రసవం పూర్తయిన వరకు పూర్తి స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అంగన్వాడీ సిబ్బంది గర్భిణీల పోషణ, బరువు నమోదుపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ఉమామహేశ్వరి, డా.ప్రదీప్, డెమో యోగీశ్వరరెడ్డి, ఈఓ జగన్నాథరావు, సూపర్ వైజర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెదబొండపల్లి పీహెచ్‌సీని డీఎంఓ ఆకస్మిక తనిఖీ

గర్భిణీల్లో రక్తహీనత, హైరిస్క్ సమస్యలు తలెత్తకుండా కృషి చేయాలి

విశాలాంధ్ర-బెలగాం : గర్భిణీల్లో రక్తహీనత, హైరిస్క్ సమస్యలు తలెత్తకుండా సమిష్టి కృషి చేయాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి.జగన్‌మోహన రావు సూచించారు. పార్వతీపురం మండలం పెదబొండపల్లి పిహెచ్‌సీని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, పిఎంఎస్ఎంఎ కార్యక్రమం ద్వారా గర్భిణీలకు అందజేస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. మాతాశిశు సంరక్షణ కార్డులో ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షల వివరాలు పరిశీలించి నివేదికలు హెచ్చు తగ్గులు గుర్తించిన గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గర్భిణీల్లో జ్వర లక్షణాలు గుర్తిస్తే హైరిస్క్ గా పరిగణించి సత్వరమే సమాచారం ఇవ్వాలన్నారు. డీహైడ్రేషన్ కు గురికాకుండా ఎక్కువగా నీరు, ద్రవరూప ఆహారాన్ని తీసుకోవాలని గర్భిణీలకు సూచించారు. పిహెచ్సిలో సాధారణ ప్రసవాలు జరిగేలా సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. రక్త హీనత, హైరిస్క్ సమస్యలకు గర్భిణీలు గురికాకుండా వైద్య, అంగన్వాడీ సిబ్బంది సమిష్టి కృషి చేయాలన్నారు. అనంతరం ఆయన ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసి ప్రతీరోజూ నిర్వహిస్తున్న జ్వర నిర్ధారణ పరీక్షలు, నివేదికల వివరాలపై ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో సేకరించిన రక్తపూతల స్లైడ్స్ ను సత్వరమే పరీక్షించి నివేదికలు తెలియజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అనూష, డాక్టర్ ధరణి, డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి, సూపర్ వైజర్లు వెంకటనాయుడు, జయలక్ష్మి, పార్వతి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

టీడీపీలోకి బెలగాం జయప్రకాష్‌నారాయణ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్ సిపికి చెందిన కీలక నేత బెలగాం జయప్రకాష్ నారాయణ (మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్) తన అనుచరులతో కలిసి ఎన్డీఏ కూటమి పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్‌చంద్ర ఆధ్వర్యంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు గురువారం కురుపాం విచ్చేసిన సందర్భంగా చంద్రబాబునాయుడు సమక్షంలో టిడిపిలో చేరారు. ఆయనతో పాటు పలువురు ముఖ్య నేతలు, మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు, పార్వతీపురం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు కూడా టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. జయప్రకాష్ నారాయణ సతీమణి పార్వతీపురం మునిసిపల్ కౌన్సిల్ వైసిపి సభ్యురాలు.

అభివృద్ధి, సంక్షేమం చూసి ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయండి

కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి

విశాలాంధ్ర-కొమరాడ : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన వైసిపి కురుపాం నియోజవర్గం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. గురువారం పూడేసు ఎండబద్ర పెద్ద శాఖ మసిమండ కోసేరు చోళ పదం కొమరాడ గ్రామాల్లో ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు సక్రమంగా నెరవేర్చాలి అంటే సాధ్యమవుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈనెల 13వ తేదీని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. జగన్మోహన్ రెడ్డిని ఓడించేందుకు రాష్ట్రంలో మూడు పార్టీలు ఏకమై తీవ్ర కృషి చేస్తున్న ఫలితం శూన్యమని అన్నారు. దేశంలోనే సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే ప్రజల్లో చి రస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఎన్ని పార్టీలు ఏకమైన జగన్మోహన్ రెడ్డిని ఓడించడం అసాధ్యమని అన్నారు. ఎందుకంటే ఆంధ్ర రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయని అవినీతి రహిత పాలన కొనసాగించడంలో జగన్ ముందు ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేసి శత్రువులు కూడా మిత్రులుగా చేసుకునే ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని అన్నారు. సంక్షేమ పాలన అందించిన వైసీపీ ప్రభుత్వాన్ని జగన్మోహన్ రెడ్డిని రాకుండా చేసేందుకు బిజెపి జనసేన టిడిపి ఏకమైన ప్రజలు వైసిపి ప్రభుత్వం ను నమ్మారని అన్నారు. ప్రజలు గతంలో సంక్షేమ పథకాలు వివిధ అవసరాల కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయే పరిస్థితి ఉండేది అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా పథకాలు ఇంటికి తీసుకువెళ్లి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పాలిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ అని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలు నమ్మిన పార్టీగా వైసిపి ప్రభుత్వం ఉందని అన్నారు. వైసీపీ పార్టీకి ప్రజలు అండ ఉన్నంతకాలం ఎన్ని పార్టీలు ఏకమైన ఏమీ చేయలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్దన్, ఎంపీపీ శెట్టి శ్యామల రెండవ వైస్ ఎంపీపీ శరత్ బాబు, నాయకులు శెట్టి మధుసూదన్ రావు, మరడాన సూర్రప నాయుడు, కొమరాడ సర్పంచ్ సిరికి గంగమ్మ ఎంపీటీసీ సభ్యురాలు, ఎం అశ్విని తుడుము సర్పంచ్ ఏగిరెడ్డి సింహాచలం దళియ పేట ఎంపీటీసీ ముంజి సురేష్ ఎం సింహాచలం నాయుడు పైలు వెంకటరమణ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఓటేసినవారినే కాటేసే రకం జగన్మోహన్ రెడ్డి

- టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు
- తొలి సంతకం మెగా డియస్సీపైనే..
- దళిత, గిరిజన ద్రోహిని ఓటుతో సాగనంపింద
- జీఓ నంబర్-3 పునర్జీవం పోస్తాం
- తాగు, సాగు నీరందించి, యువతకి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం
- ల్యాండ్ టైటిలింగ్ పత్రాల ధ్వంసం
- ఎమ్మెల్యే ఓటు సైకిల్‌కి, ఎంపీ ఓటు కమలం గుర్తుపై వేసి గెలిపించండి
- నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత నాది...

విశాలాంధ్ర, కురుపాం: ఓటేసిన ఓటర్లు నే తన నిరంకుశ పాలన ద్వారా కాటేసేవాడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ఈనెల 13న జరిగే సాధారణ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి లకు ఓటు వేసి కార్యములు జగన్మోహన్ రెడ్డి కి సాగనంపాలని ప్రజలు ను తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు కోరారు.గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజాగళం వినిపించేందుకు వచ్చిన చంద్రబాబు మాట్లాడుతూ దళిత గిరిజన ద్రోహి అని అన్నారు, ఎస్సీ, ఎస్టీ లకు కేటాయించిన నిధులను పక్కదారి పట్టించి అభివృద్ధి సంక్షేమం లేకుండా చేశారని మండిపడ్డారు. జిఓనంబర్3 రద్దుచేసి గిరిజన ప్రాంతాల్లో వారికి తీరని అన్యాయం చేస్తున్నారని, తెలుగుదేశం పార్టీ పరిపాలనలోకి రాగానే జిఓనంబర్3 తిరిగి అమలు చేసి స్థానిక అవకాశాలు అక్కడ వారికి దక్కేలా చట్టానికి పునర్జీవం పోస్తాం అని అన్నారు.అరకులో బాక్సైట్ తవ్వకాల ను నిలిపివేస్తే దోపిడీ వైసీపీ మళ్ళీ తవ్వి దోచుకున్నార న్నారు.వెనుకబడిన వర్గాలకు 50ఏళ్ళకే పింఛను పంపిణీ చేస్తామని, తాగు సాగు నీటి పంపిణీ చేయడం ద్వారా రైతులకు, ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు కల్పన ద్వారా యువత భవిష్యత్తు కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలుగుదేశం పాలనలో తొలి సంతకం మెగా డియస్సీపైనే జరుగు తుందని హామీ ఇచ్చారు. వైసిపీ ప్రభుత్వం నూతనంగా రూపొందించిన ల్యాండ్ టైటిలింగ్ పత్రాలను అగ్గితో సభలోనే ధ్వంసం చేశారు. రాజ్యాంగబద్ధమైన హక్కుల ను బలవంతంగా లాక్కునే కుట్ర జరుగుతోందని దానిని తీవ్రంగా వ్యతిరేకించక పోతే స్వంత ఆస్తి పై హక్కుల ను కోల్పోవలసి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో భవిష్యత్తులో స్కిల్ సర్వే చేయించి అర్హులైన వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. తెలుగుదేశం, బిజెపి సంక్షేమ మేనిఫెస్టోలో అంశాలు వివరించారు. రాష్ట్రంలో నలభై లక్షలు మంది మహిళలకు లక్షాధికారిలను చేస్తానన్నారు. ఎన్నికలు ముందు ఉత్తుత్తి బటన్ నొక్కి సంక్షేమ పథకాలు డబ్బు జమ చేయకుండా అందరికీ మోసం చేసిన ఘనత వైసీపీదే అన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తోయక జగదీశ్వరి కి సైకిల్ గుర్తు పైన, ఎంపీ అభ్యర్థి కొత్త పిల్లి గీత కు కమలం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తనదేనంటూ హామీ ఇచ్చారు. ప్రభుత్వం పరిపాలన చేపట్టిన అనతి కాలంలోనే పూర్ణపాడు.. లాబేసు వంతెన, గుమ్మిడి గెడ్డ రిజర్వాయర్ నిర్మాణం, ఏనుగుల గుంపు తరలింపు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి దత్తిలక్ష్మణరావు, మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో జోగారావు ప్రచారానికి అనూహ్య స్పందన

విశాలాంధ్ర-సీతానగరం/బలిజపేట : సీతానగరం మండలంలోని మరిపివలస, చిన్నారాయుడుపేట, గుచ్చిమి, తాన్న సీతారాంపురం, జోగింపేట గ్రామ పంచాయతీ లతో పాటు బలిజిపేట మండలంలోని అజ్జాడ, మురగడాం, పి.చాకరాపల్లి గ్రామాల్లో గురువారం వైఎస్ఆర్సీపీ ఎంఎల్ఏఅభ్యర్థి అలజింగి జోగారావు ఎన్నికల ప్రచారంను నిర్వహించగా అభిమానులు, వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొని బ్రహ్మరథం పట్టారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రచారాన్ని హెూరెత్తించారు. జోగారావు వాహనంతో పాటు ఇంటింటి ప్రచారంను కూడా నిర్వహించారు. గత 59నెలలో వైఎస్ఆర్సిపి అధినేత , సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలనుచూసి రెండుఓట్లును సీలింగు ఫ్యాన్‌పై వేసి ఎంఎల్ఏ, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో జోగారావుకు మహిళలు హారతులిచ్చి, కుంకుమ బొట్టును పెట్టి ఆశీర్వాదంలు అందజేసారు. మందుగుండు సామాగ్రి కాల్చి,మేళతాళాలతో, తప్పెటగుళ్ళతో ఊరేగింపుగా ప్రచారాన్ని నిర్వహించారు. పార్వతీపురం నియోజకవర్గంలో తాను గత ఐదేళ్లుగా చేసినఅభివృద్ధితోపాటు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి అందజేసిన సేవలను గుర్తించి రెండోసారి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, శ్రేయోభిలాషులు, రిజైన్ చేసిన వాలంటీర్లు, గృహసారదులు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, రాష్ట్ర టిడ్కోచైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, మాజీ ఎమ్మెల్యే సవరపు జయమంచి,ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములునాయుడు, జెడ్పీటీసీ బాబ్జి, వైస్ ఎంపిపి సూర్యనారాయణ, పోల ఈశ్వర నారాయణ, ఎన్.రామకృష్ణ, రత్నాకర్, ఆయాగ్రామాల సర్పంచ్లు సాంబన్నదొర, మర్రాపు శ్రీదేవి ధనంజయనాయుడు, కెసింహాచలం, ఎంపీటీసీలు బొంగు వరలక్ష్మి, చెల్లారపు జగదీశ్వరరావు, సహకార సంఘం అధ్యక్షులు మండల త్రినాథ్, బొంగు సత్యనారాయణ, రెడ్డి వెంకటరమణ మూర్తి, శంకర రావు, ఎగిరెడ్డి గోపాల్,నాయకులు, కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు మహిళలు యువతీయువకులు పెద్ద ఎత్తున పాల్గొని జోగారావును గెలిపించాలని కోరారు. ఇదిలా ఉండగా ప్రచార వ్యవది ఇంకా రెండు రోజులు మిగిలి ఉండటంతో అన్నిగ్రామాల్లోని స్తానిక నేతలు కూడా రెండు పూటలా ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తున్నామని బొంగు చిట్టిరాజు తెలిపారు.

ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-చింతూరు : బిజెపి, జనసేన, తెలుగుదేశం కూటమి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. చింతూరు మండలంలోని తులసిపాక, సిరసనపల్లి, లక్కవరం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్‌లను కలిసి అరకు పార్లమెంటరీ పోటీ చేస్తున్న కొత్తపల్లి గీతను, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న మిరియాల శిరీష ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంపచోడవరం నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ నీలకంఠం, విస్తారక్ సురేష్ రెడ్డి, బిజెపి మండల కార్యదర్శి సవలం వీర్రాజు, సురేష్ రెడ్డి, కట్టమ్ ముత్తయ్య, మడివి కన్నారావు, మడివి నాగేశ్వరరావు, కట్టం రాధ, తెలుగుదేశం నాయకులు యం వెంకటేశ్వరరావు, ఓ రామారావు చౌదరి, సీలం. తమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-రాజవొమ్మంగి... ఓటు హక్కును అందరూ సద్వినియోగపరుచుకోవాలంటూ రాజావొమ్మంగి పోలీసులు రాజవొమ్మంగి,జడ్డంగి పుర వీధులలో కవాతు నిర్వహించారు,ఈ సందర్భంగా సి ఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటరు తమ ఓటును ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, స్వేచ్ఛగా ఓటును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికలు శాంతియుతంగా జరగటానికి మండల ప్రజలు, అధికారులు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలు పాటించకపోయిన, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి, జడ్డంగి ఎస్సైలు,కేంద్ర బలగాలు, ఎఆర్, ఏపీఎస్పీ సిబ్బంది, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి

రామరాజ్య స్థాపన కూటమితోనే సాధ్యం
-పాటి సంపత్

విశాలాంధ్ర-ఎటపాక : కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలుగు యువత నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. వైసీపీ అరాచక పాలనతో 30సంవత్సరాల వెనుకబడిపోయిన రాష్ట్ర అభివృద్ధి జరగబోయే సార్వత్రిక ఎన్నికల అనంతరం ఏర్పడే కూటమి .సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పిచ్చుకల పాడు గ్రామంలో కూటమి అభ్యర్థులైన అరకు బిజెపి ఎంపీ అభ్యర్థి కొత్తపెల్లి గీత,రంపచోడవరం నియోజవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి విజయాన్ని కాంక్షిస్తూ తెలుగు యువత నాయకులు పాటి సంపత్ గురువారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాటి సంపత్ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రాగానే రాష్ట్రంలో రోడ్ల నిర్మాణాలు, పోలవరం నిర్మాణం పూర్తి చేయడం, అమరావతిని రాజధానిగా చేయటం జరుగుతుంది అని ఆయన అన్నారు. నియోజవర్గ అభివృద్ధికి పాటుపడే కూటమి అభ్యర్థులు కొత్తపెల్లి గీత, మిరియాల శిరీష దేవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు పాటి సంపత్ ఐటిడిపి చాంపియన్ బాచినేనీ శ్రీకాంత్, ఎటపాక తొమ్మిదో వార్డ్ నెంబర్ అలవాల వెంకట్రావు, దాడి ప్రవీణ్, దాడి రామకృష్ణ, సగుర్తి ప్రసాద్,దాడి దామోదర్‌రావు కొత్తురుతి, సత్యనారాయణ, కొర్రపాటి సాయి గజ్జలసాగర్, గుండి రమేష్, నూపా ప్రసాద్, గుండి అర్జున్, పొడియం కృష్ణ, బానోత్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

దోమల మందు పిచికారి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లి, జీడిగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరిధి లోగల రెడ్డిగుంపు, మొద్దులగూడెం గ్రామాలలో మొదటి విడత దోమల మందు పిచకారి చేయటం గురువారం నిర్వహించారు ఏ ఎం ఓ (అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్) సిహెచ్. శ్రీనివాస్‌రాజు సూచనలు మేరకు ప్రతి ఇంటి లోపల దోమల మందు పిచికారీ చేయించవలసిందిగా గ్రామస్తులు సహకరించగలరని కోరారు అలాగే ఇంటి చుట్టూ పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వలు లేకుండా చూడాలని పలు సూచనలను గ్రామాల ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో డి సి. చంటి బాబు, ఎం పిహెచ్ఓ ఎం.రాంప్రసాద్ ఎంటిఎస్.కె. రాజేష్, హెచ్ ఎస్.డి.శ్రీనివాస్, హెచ్ ఏ. యస్. శ్రీనివాస్, ఎస్.బజార్, ఆశాలు పాల్గొన్నారు.

తెదేపాలో తమ్ముళ్లు బాహాబాహి...

ఖర్చులలో నాయకుల చేతివాటమే కారణం

విశాలాంధ్ర-దేవీపట్నం : రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరు పేటలో తెలుగు తమ్ముళ్లు బహ బాహికి దిగి పిడి గుద్దులు వరకు వెళ్లారు. ఈ విషయం మండలం వ్యాప్తంగా దావానంలా వ్యాపించింది. రంపచోడవరం నియోజకవర్గంలో టిడిపి పార్టీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా క్లస్టర్ ఇంచార్జీలను ,ఏరియా ఇంచార్జీలను, బూత్ ఇంచార్జీలను నియమించి వారితో పార్టీ ఇచ్చిన హామీలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళడానికి గాను క్లస్టర్ ఇంచార్జీలకు ఖర్చుల నిమిత్తం రోజుకు లక్ష రూపాయలు,ఏరియా ఇంచార్జికి పదివేలు,బూత్ ఇంచార్జికి రోజుకి ఐదు వేలు చొప్పున పార్టీ నగదును సమకూర్చి రంపచోడవరం, గంగవరం, మారేడుమిల్లి, దేవీపట్నం మండలాల బాధ్యతను మాజీ ఎమ్మెల్యే చిన్నంబాబు రమేష్‌కు అప్పగించింది తెదేపా అధిష్టానం. అయితే ఈ నగదు ఆయా మండలాల్లో ఆయనకు అనుకూలంగా ఉండే వారితో బూత్ ఇంచార్జీలకు ప్రతీ రోజు ఇవ్వవల్సిన ఐదువేల రూపాయల్లో కోతలు కోసి స్థానిక నాయకులు అడిగితే నాలుగు వేలు, అడగక పోతే రెండేసి వేలు చేతిలో పెడుతున్నారని పలువురు బూత్ ఇంచార్జీలు ఈ మూడు మండలాల ఆర్థిక లావాదేవీలు చూస్తున్న బాబురమేష్‌పై గుర్రుగా ఉన్నారు.ప్రచారం నిమిత్తం తిరిగే పార్టీ అనుయాయులకు ఖర్చులు నిమిత్తం ఇచ్చే డబ్బులు కూడా రోజు ఇవ్వకుండా, రెండు, మూడు రోజులుకి ఒక్కోసారి ఇవ్వటం అవి స్థానిక ఇంచార్జీలు చేతి వాటానికి పాల్పడటం గురువారం ఇందుకూరుపేట లో తెలుగు తమ్ముళు లెక్కలు బొక్కలు పై ఘర్షణకు దిగి పరిస్థితి పిడి గుద్దుల వరకు వెళ్ళింది దీంతో గంగవరం దేవీపట్నం మారేడుమిల్లి మండలాలు చూస్తున్న ఇంచార్జీ బాబూరమేష్ పార్టీ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్‌లు హుటాహుటీన ఇందుకూరుపేట బయలుదేరి వెళ్లారు. అంతకుముందు ఉదయం నుంచి ప్రచారం లో తిరిగిన తమ్ముళ్లకు కాఫీ, టీలు, బోజనాలు లేకుండా చేయటంతో ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో క్లస్టర్ ఇంచార్జ్ బూత్ ఇంచార్జి ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ అసభ్య పదజాలం వాడటం తో ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం వేడెక్కింది. దీంతో తమ్ముళ్లు పిడి గుద్దులతో రెచ్చి పోయారు. ఈ వ్యవహారం మొత్తం లో ఈ నాలుగు మండలాలు చూస్తున్న బాబూరమేష్ పాత్రే కీలకమని తమ్ముళు ఆరోపిస్తున్నారు. ఈ విషయం మీద తమ్ముళు టిడిపి అధిష్టానంకు సైతం ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిసింది. ఈసంఘటన జరిగిన మరుక్షణం ఇంచార్జి బాబూ రమేష్ పార్టీ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్ హుటాహుటీన ఇందుకూరు పేట వెళ్లారు. అసలుకే కొందరు మాటలు విని టికెట్ విషయంలో అధిష్టానం చేసిన పొరపాటుతో గెలుపు ఓటములపై సింహావాలోకంలో ఉన్న టిడిపి అధిష్టానంకు తెలుగు తమ్ముళ్లు గుద్దులాట తలనొప్పిలా మారబోతుంది.

అహంకారపూరిత నిర్ణయాలు తీసుకునే పార్టీలకు ఓటుతో గుణపాఠం చెప్పండి

బిఎస్పీ అరకు పార్లమెంట్, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థులు అవస్య లహరి, అప్పారావు

విశాలాంధ్ర-చింతపల్లి : అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామన్న అహంకారపూరిత పార్టీలకు ఈనెల 13న జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పేందుకు బహుజనులంతా సిద్ధంగా ఉండాలని బహుజన సమాజ్ పార్టీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిని వారం అవశ్య లహరి, పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుర్ల అప్పారావులు అన్నారు. గురువారం లంబసింగి వారపు సంత లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వారు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వాలు అభివృద్ధిని విస్మరించి సంక్షేమం ముసుగులో సర్వం దోచుకున్నారన్నారు. పెద్దల దగ్గర తీసుకుని పేదలకు పెంచాలి అనే సూత్రానికి భిన్నంగా పేదలను కొట్టి పెద్దలకు కట్టబెట్టే ధోరణిలో ఈ ప్రభుత్వాలు పనిచేశాయన్నారు. కేంద్రంలో 10 ఏళ్ల పాటు పరిపాలించిన బిజెపి, రాష్ట్రంలో ఐదేళ్ల పరిపాలించిన వైసీపీ ప్రభుత్వాలు ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి అందులో రిజర్వేషన్లు, హక్కులు, చట్టాలు కల్పిస్తే ఈ ప్రభుత్వాలు వాటిని అమలు చేయకుండా నిర్వీర్యం చేసేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ప్రజలు నన్ని వదేళ్లపాటు అధికారం కట్టబెడితే బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ము కాసిందన్నారు. నేడు మరో మారు అవకాశం కల్పించాలని అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తానని అహంకార పూరిత నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. అదే విధంగా రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం బటన్ నొక్కి జమ చేస్తున్నామని చెప్పుకుంటేనే ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నరన్నారు. కేంద్ర రాష్ట్రాలలో బిజెపి వైకాపా ప్రభుత్వాలు నియంతృత్వ నిర్ణయాల కారణంగా భావితరాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం లేకపోలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశయాలతో బహుజనుల కోసం పుట్టిన పార్టీ బీఎస్పీ అని, బీఎస్పీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి రాజ్యాంగాన్ని కాపాడుకోవడం తో పాటు, గిరిజన హక్కులు, చట్టాలు, రిజర్వేషన్లను రక్షించుకోవాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష పార్టీలు పరారయ్యేలా ఓటుతో బుద్ధి చెప్పండి

- వైకాపా శ్రేణులతో వారపు సంతలో జన ప్రభంజనం.
- కిటకిటలాడిన తాజంగి, లంబసింగి వారపు సంతలు
- పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు, పార్టీ పరిశీలకులు

విశాలాంధ్ర-చింతపల్లి : అమలు సాధ్యం కానీ హామీలు, మభ్యపెట్టే మాయ మాటలతో ప్రజల ముందుకు వచ్చే ప్రతిపక్ష పార్టీలు పరారయ్యేలా ఓటుతో బుద్ధి చెప్పాలని వైకాపా అరకు పార్లమెంట్, పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులు గుమ్మ తనుజా రాణి, మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. ఆంధ్ర కశ్మీర్ గా పేరుందిన మండలంలోని లంబసింగి, తాజంగి వారపు సంతలలో ఆ పంచాయతీ ల సర్పంచ్లు కొర్ర శాంతి కుమారి, వంతల మహేశ్వరి ల ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ, రోడ్ షో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆ పార్టీ పాడేరు నియోజకవర్గ పరిశీలకుడు శ్రీకాంత్ రాజు తో కలిసి విచ్చేసిన వారు వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులతో రెండు వారపు సంతలలోనూ భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు సామాన్య ప్రజానీకానికి చేసిన మేలేమీ లేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఈ నెలలో ఏ ప్రభుత్వము అందించని విధంగా గడచిన ఐదేళ్లలో రాజకీయ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను చేరువ చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. తన పరిపాలనలో మంచి జరిగి ఉంటేనే వైకాపాకు ఓటు వేయాలని ధైర్యంగా చెప్పే దమ్మున్న నాయకుడు జగనన్న అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్షాలు మాయ మాటలు అమలు సాధ్యం కానీ హామీలను గుప్పిస్తున్నారన్నారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా నిత్యం ప్రజల సంక్షేమాన్ని కోరుకున్న ప్రభుత్వం వైకాపా అన్నారు. కుయుక్తులతో కూటములుగా ఏర్పడిన ఎన్డీఏ ఇండియా కూటములకు ఓటుతో బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఐదేళ్లలోనే అందరి మన్ననలు చూరగొన్న వైకాపా ప్రభుత్వాన్ని మరోమారు అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైకాపా అభ్యర్థులను ఆశీర్వదించాలని, తద్వారా వైకాపా ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయాలని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనుష దేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, మండల పార్టీ అధ్యక్షులు మోరీ రవి, వైస్ ఎంపీపీ లు గోపి నాయక శారద, సాగిన వెంగళరావు, కిటుముల సర్పంచ్ రమణమ్మ, లంబసింగి ఎంపీటీసీ రావుల నాగమణి, మండల కన్వీనర్ పాంగి గుణబాబు, ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, వివిధ పంచాయితీల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు వార్డు సభ్యులు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపుతో గిరిజనుల చట్టాలకు రక్షణ

మాజీ ఎంపీ జివిఎల్ నరసింహారావు

విశాలాంధ్ర-అరకులోయ : ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపుతో గిరిజనుల చట్టాలకు రక్షణ కలుగుతుందని బిజెపి సీనియర్ నాయకుడు మాజీ ఎంపీ జివిఎల్ నరసింహారావు అన్నారు. అరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్డీఏ మోదీ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సంక్షేమం కోసం వేలకోట్ల రూపాయలు నిధులు వెచ్చించిందని అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాటిని అమలు చేయకుండా వేరే శాఖకు మళ్లిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు కేటాయించిన నిధులు ఖర్చు చేయకుండా ఆదివాసి ప్రాంతములు అభివృద్ధికి వరచకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొనసాగించిందని జీవీఎల్ నరసింహారావు ధ్వజమెత్తారు. అంతే కాకుండా గత పదేళ్లుగా కేంద్రంలోని ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం ఆదివాస గిరిజనుల ప్రయోజనం కోసం కార్యక్రమాలు చేతపడుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం ఆదివాసుల చెంతకు చేరకపోవడం బాధాకరమన్నారు. భారతదేశంలో గల 29 రాష్ట్రాల్లో ఉన్న పీవీటి జి కులానికి చెందిన వారిని ప్రత్యేకంగా అభివృద్ధి దిశగా ఆదుకోవాలని ధృడ సంకల్పంతో వారికి ప్రత్యేకంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయించు కొన్నారని ఆయన తెలిపారు. అందులో భాగంగా అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో నాణ్యమైన విద్య ఆదివాసులకు అందించాలనే ఏకైక లక్ష్యంతో ప్రతి మండలానికి ఏకలవ్య పాఠశాలలు మంజూరు చేసిన ఘనత కేంద్ర బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీదే అన్నారు. జిల్లా పునర్విభజన జరగడంతో అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్ రెండుగా విభజించడం వల్ల అభివృద్ధికి నోచుకోలేదని అందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కేంద్రంలో రాష్ట్రంలో అతి కొద్ది రోజుల్లో అధికారం రాగానే సరియైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే రాష్ట్రములోని ఆదివాసులకు గుండెకాయ వంటి జీవో 3ను ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పునరుద్ధరణ చేసి ఆదివాసి నిరుద్యోగ యువతీ యువకులకు జీవో 3 ద్వారా న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. దేశ విదేశాల్లో ఆంధ్ర ఊటీగా పేరు ప్రఖ్యాతగాంచిన అరకులోయ అసెంబ్లీ పార్లమెంటును, టూరిజం పరంగా సంపద సృష్టించి అరకులోయను టూరిజం ప్రాజెక్టుగా ఏర్పాటు చేయడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఇందుకుగాను ఎన్డీఏ కూటమి బలపరిచిన అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పాగిరాజరావును అలాగే అరకులోయ పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత ను కమలం గుర్తుపై తమ అమూల్యమైన భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అరకులోయ అసెంబ్లీ అభ్యర్థి పాంగి.రాజరావు, సియారి దొన్నుదొర, భాజపా సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు, పలువురు కార్యకర్తలుపాల్గొన్నారు.

జగన్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం

విశాలాంధ్ర-రంపచోడవరం : ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పాలయ్యారని అరకు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థిని కొత్తపల్లి గీత ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఒక సైకో ఉన్నారని తోడుగా రంపచోడవరంలో అనంతబాబు అనే సైకో గిరిజనులను, గిరిజనేతరులను గుప్పెట్లో పెట్టుకొని నియంతలా పాలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో ఎంపీగా ఉన్నప్పుడు వేసిన రోడ్లను స్థానికులు గుర్తు చేస్తుంటే ఆనందంగా ఉందని,ప్రజలు కోరిన పనులను గెలిచిన వెంటనే స్థానిక సమస్యల పరిష్కారానికి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీనిచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మారుమూల గ్రామాలైన చెరుకుపాలెం జడ్డంగి ,సింగంపల్లి, వట్టిగడ్డ దూసరపాము,రాజవోమ్మంగి వరకు రంపచోడవరం నియోజవర్గ అభ్యర్థిని మిరియాల శిరీష దేవి తో కలిసి బైక్ ర్యాలీ రోడ్డుషో పర్యటన చేపట్టారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ,ఈ ప్రభుత్వానికి మీ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు. ర్యాలీలో కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు గ్రామప్రజలు హారతులతో స్వాగతం పలికారు.

చట్టాలు, హక్కులు రక్షించబడాలంటే గిడ్డి ఈశ్వరి ఎమ్మెల్యే కావాలి

తెదేపా అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం

విశాలాంధ్ర-చింతపల్లి : గిరిజన హక్కులు, చట్టాలు రక్షించబడాలంటే గిడ్డి ఈశ్వరిని మరోమారు ఎమ్మెల్యేగా శాసనసభకు పంపవలసిన అవసరం ఎంతైనా ఉందని తెదేపా అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం అన్నారు. పాడేరు నియోజకవర్గం పరిధిలోని జీకే వీధి మండలం దామనాపల్లి పంచాయితీ గొడుగు మామిడి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎన్డీఏ కూటమి బలపరిచిన అరకు పార్లమెంట్, పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులు కొత్తపల్లి గీత, గిడ్డి ఈశ్వరి ల తరపున పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొత్తపల్లి గీత గుర్తు కమలం అనీ, పాడేరు నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గిడ్డి ఈశ్వరి గుర్తు సైకిల్ అని ప్రతి ఓటరుకు పరిచయం చేశారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరు తమ ఓట్లను ఈరెండు గుర్తులపై వేసి ఎంపీ ఎమ్మెల్యేలుగా కూటమి అభ్యర్థులను గెలిపించుకుని గిరిజన హక్కులను, చట్టాలను రక్షించుకోవాలని, జీవో నెంబర్‌త్రీ కోసం పోరాడే ఈ గిరిజన బిడ్డలను గెలిపిస్తే మన్య ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పడాల సత్తిబాబు, రుత్తల అర్జున్ (సతీష్), రమణ తదితరులు పాల్గొన్నారు.

సమాజ్‌వాది పార్టీని ఆదరించండి

మన్య ప్రాంతాభివృద్ధికి సహకరించండి
పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మినుముల రాంబాబు

విశాలాంధ్ర-చింతపల్లి: సమాజ్ వాది పార్టీని ఆదరించి మన్య ప్రాంతాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆ పార్టీ పాడేరు నియోజకవర్గ అభ్యర్థి మినుముల రాంబాబు అన్నారు. మండలములోని ఎర్ర బొమ్మల, కొమ్మంగి పంచాయతీలలో గురువారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్వాతంత్రం వచ్చిన ఇన్నేళ్లలో రాష్ట్రాన్ని అనేక పార్టీలు పరిపాలించినప్పటికీ అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ చిన్నా భిన్నం అయిందన్నారు. సమాజవాది పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉందన్నారు. ఐదేళ్ల కాలంలో వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందన్నారు. రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించాలంటే సమాజవాది పార్టీ తోనే సాధ్యపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో సమాజ్ వాది పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సమరెడ్డి దారకొండ, సెగ్గే రాంబాబు, సింబంగి పాపారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీకి పలువురు రాజీనామాలు

విశాలాంధ్ర-దేవీపట్నం : మండలంలోని ఇందుకూరుపేటలో తెలుగుదేశం పార్టీ నాయకులు మధ్య గురువారం జరిగిన గొడవ టిడిపిలో పలువురు రాజీనామాలకు దారి తీసింది. ఈ మేరకు బూత్ ఇంచార్జ్ ముచ్చు త్రిమూర్తులు ముచ్చు చిన్న ఇచ్చిన ప్రకటనలో క్లస్టర్ ఇంచార్జి పై స్థాయి నాయకులు ప్రమేయంతో చేస్తున్న అవినీతి అక్రమాలు ప్రశ్నించి నందుకు పరుషమైన పదజాలంతో దుర్భాషలాడటం ఘర్షణ పడటంపై ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. గురువారం ఇంటిటికి ప్రచార తర్వాత భోజనం విరామ సమయంలో బూత్ ఇంచార్జ్ లకు ఇవ్వవలసిన డబ్బుల కోసం క్లస్టర్ ఇంచార్జ్ మాగాపు బాబురావుని బుత్ ఇంచార్జ్ ముచ్చు త్రిమూర్తులు ముచ్చు చిన్న అడగగా క్లస్టర్ ఇంచార్జ్ మాగాపు బాబురావు ఇద్దరినీ దుర్భాషలాడుతూ అమ్మలను కూడా తిట్టి కొట్టాడు అతని వెనకాల ఉన్న జనాన్ని కూడా పైకి ఎగదోసి వాళ్లతో కూడా తిట్టించాడు. సుమారు 30 బూతుల్లోనూ చాలామందికి డబ్బులు ఇవ్వకుండా ఇతని దగ్గరే ఉంచుకుని పార్టీ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు. ఇతనికి మద్దతుగా రంపచోడవరం మాజీ శాసనసభ్యులు చిన్నంబాబు రమేష్ అబ్జర్వేర్ చెల్లుబోయిన శ్రీనివాసులు వెనుక ఉండి నడిపిస్తున్నారని అందువలన మేము పార్టీకి రాజీనామా చేస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు పెద్దపిట వేస్తుంది అంటున్నారు. బీసీలను కొట్టిస్తున్నారు ఇలాంటి వాళ్ల వల్ల పార్టీ కితీవ్ర నష్టంవాటిల్లే అవకాశం ఉందని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తిన ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం పట్టణంలోని వైకేఎం కాలనీ, నాయుడు వీధి, ఎస్సీ కాలనీ, బెలగాం మెయిన్ రోడ్, బంగారమ్మ కాలనీ, చాకలి బెలగాం, వసుంధర కాలనీ, అఫీషియల్ కాలనీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తిన మోహనరావు గురువారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. అలాగే పార్వతీపురం మండల పరిధిలోని కారాడవలస, చిన బొండపల్లి, పెద బొండపల్లి, తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు కలియ తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేయమని కోరారు. ఇండియా కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు. సుత్తి కొడవలికి ఓటు వేసి ఎంపీ అభ్యర్థి పాచిపెంట అప్పల నరసయ్యని గెలిపించాలని హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు సిపిఐ, సిపిఎం కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

జన్మించిన ఊరు మరువలేనిది

ప్రతిభకు ప్రతిఏటా ప్రోత్సాహం ...
చదివిన పాఠశాల అభివృద్ధికి తన వంతు సాయం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : జన్మించిన ఊరు మమకారం మరువని ఆయువకుడు తన స్వగ్రామంలో తనే చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలని తలపించాడు. ఆయనే రాజుపేట గ్రామానికి చెందిన ముంజవు నాగేంద్రప్రసాద్ 5 సంవత్సరాల క్రితం ఉద్యోగ రీత్యా దక్షిణకొరియాలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్‌గా స్థిరపడి ఇటీవల తన స్వగ్రామం రాజుపేట గ్రామానికి విచ్చేసిన ఆయన తనలా ప్రతి విద్యార్థి చదువుకోని మంచి ఉన్నత శిఖరాలు అవరోదించాలని చిన్న సంకల్పం ఆయనలో కలిగింది . చదువు ఏన్ని ఇబ్బందులు ఎదురైనా వెనకడుగు వేయక అధిగమించి పట్టుదలతో చదివి అందరికి ఆదర్శంగా నిలవాలని నాగేంద్రప్రసాద్ విద్యార్థులకు వివారించారు. 2022 నుండి 2024 వరకు ప్రదమ ద్వితీయ తృతీయ బహుమతులు మొదటి ప్రోత్సహం 3000, రెండవ బహుమతి 2500, మూడవ బహుమతి 2000 ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆయన అందచేశారు. అదేవిధంగా రాజుపేట తన సొంత గ్రామ పాఠశాలకు రూ.10000 వేలు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల అభివృద్ధి కొరకు తనవంతుగా రూ.10000 ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ బాబురావు చేతులమీదుగా స్కూలుకు ఆయన అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు నాగేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులుకె రాము విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవంతమైన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్... మొత్తం 3017 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

విశాలాంధ్ర-అరకు వ్యాలీ : పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విజయవంతం అయింది. అరకు అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరు రోజులు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిర్వహించారు. ఆరవ రోజు స్థానిక కంఠబౌన్స్ గుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలు గురువారం 171 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ సద్వినియోగం చేసుకున్నారని అరక అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ తెలియజేశారు. అరకు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన 151 మంది, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన 15 మంది, ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు 11 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు.మొత్తం 3868 మంది పాస్టర్ బ్యాలెన్స్ దరఖాస్తు చేశారని 3017 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో పాల్గొన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వెంకటేశ్వర రావు, ఐటీడీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాడేరు నియోజకవర్గంలో 3069 బ్యాలెట్ల వినియోగం :

పాడేరు : నియోజకవర్గ పరిధిలో 3170 దరఖాస్తులు స్వీకరించగా 3003 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. పాడేరులో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా పాడేరు నియోజకవర్గానికి 1988 మంది, అరకు నియోజకవర్గానికి 368 మంది, రంపచోడవరం నియోజకవర్గానికి 41 మంది, ఇతర జిల్లాలకు సంబంధించి 606 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రజాగళం సభ విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్

విశాలాంధ్ర-కురుపాం : ఎన్నికలు ప్రచారం లో భాగంగా కురుపాం లో గురు వారం నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభ ను విజయవంతం చేసిన తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కోసం రెండు గంటల పాటు ఆలస్యం అయినా ఓపిక తో ఉండి సమావేశం జయప్రదం చేసిన ఐదు మండలాల ప్రజలు కు కృతజ్ఞతలుతెలిపారు.ఇదే ఉత్సాహం ఎన్నికలు రోజు ఓటూవేసేంత వరకు ఉండాలని సూచించారు.

ఓరియంటేషన్ శిక్షణ పోగ్రామ్

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ హాలు నందు తహసిల్దారు మౌలానా పాజిల్ వారి ఆధ్వర్యంలో, గురువారం ఉదయం 10 గంటలకు అదర్ పోలింగ్ ఆఫీసర్స్ (ఓపిఓఎస్)కు పోలింగ్ రోజు నిర్వహించవలసిన విధులపై "ఓరియంటేషన్ శిక్షణ ప్రోగ్రామ్" నిర్వహించారు. 44 మహిళా ఓపిఓఎస్ 47మంది పురుష ఓపిఓఎస్‌లు హాజరై య్యారు. అధికారులకు పోలింగ్ విధులపై పలు సూచనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మీనారాయణ, మాస్టర్ ట్రైనర్ జె.బాబురావు, వి.ఆర్.పురం ఆర్ఐ, సీనియర్/జూనియర్ అసిస్టెంట్ ఇతరులు పాల్గొన్నారు.